విద్యార్థుల్లో దృష్టి లోపాలను నివారించాలి



విద్యార్థులకు కంటిపరీక్షలు చేస్తున్న వైద్యాధికారులు

- డీఎంహెచ్‌వో డాక్టర్ స్వరాజ్యలక్ష్మి

నాగర్‌కర్నూల్ రూరల్, ఫిబ్రవరి 19: ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లా ప్రభుత్వ జనరల్ దవాఖానలో విద్యార్థులకోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కంటి పరీక్షా శిబిరాన్ని డీఎంహెచ్‌వో డాక్టర్ స్వరాజ్యలక్ష్మి బుధవారం సందర్శించారు. జాతీయ అంధత్వ నివారణలో భాగంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక కంటి పరీక్ష శిబిరాన్ని ఏర్పాటుచేశారని తెలిపారు. రాష్ట్రీయ బాలస్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా రెండు విడుతలుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను పరీక్షించి 1893మంది విద్యార్థులకు దృష్టి లోపాలున్నట్లు గుర్తించామన్నారు. వీరిని ప్రభుత్వ దవాఖానలో వైద్యనిపుణులచే పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలను అందజేస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఏమైనా కంటి సమస్యలు ఉన్నట్లు ఉపాధ్యాయులు గమనిస్తే వెంటనే సిబ్బందికి తెలియజేయాలని ఉపాధ్యాయులను కోరారు. అనంతరం జిల్లాలోని పీపీ యూనిట్‌లో నిర్వహిస్తున్న గర్భిణులు, చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన వ్యాక్సినేషన్‌ని పర్యవేక్షించారు.కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రియాంక, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటదాస్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవికుమార్, డీపీవో రేణయ్య, ఆర్ బీఎస్‌కే వైద్యాధికారులు, డాక్టర్ సురేష్, డాక్టర్ నవీద్, నేత్రాధికారులు వెంకటస్వామి, కొట్ర బాలాజీ, ఫార్మాసిస్టులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లింగాలలో కమ్యూనిటీ కాంటాక్ట్

మాట్లాడుతున్న ఏఎస్పీ రామేశ్వర్‌రావు

లింగాల: ఫిబ్రవరి19: మండల కేంద్రంలో ఏస్పీ ఆదేశాల మేరకు బుధవారం తెల్లవారు జామున అడిషనల్ ఎస్పీ రామేశ్వర్ రావు ఆధ్వర్యంలో 70మంది పోలీసులతో ఇంటింటికీ వెళ్లి తనిఖీ చేశారు. వాహనాలు ఉన్న యాజమానులతో వాటికి సంబంధించిన పత్రాలను పరిశీలించారు. అందులో 20వాహనాలకు నంబర్ ప్లేట్‌లు లేకపోవడంతో వాటిపై చర్యలు తీసుకోవాలని స్థానిక ఎస్సై నాగరాజుకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో చాలామంది తక్కువ ధరలకు వాహనాలు కొనుగోళ్లు చేసి ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేవన్నారు. అలాంటి వాహనాలు రోడ్లపైకి తీసుకొచ్చి నడిపితే ప్రమాదం సంభవించినప్పుడు ఎలాంటి ఇన్సూరెన్స్ రాక పోవడంతో ఆ కుటుంబం రోడ్డున పడే అవకాశం ఉందన్నారు. డ్రైవింగ్ నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగ్గా పాటించాలని ఆయన కోరారు. వాహనాలకు ప్రమాద బీమా, ఆర్‌సీ ఖచ్చితంగా ఉండాలన్నారు. సివిల్ పంచాయతీలు స్టేషన్‌కు రాకుండా తాసీల్దార్, ఆర్‌డీవో, కలెక్టర్ కార్యాలయకు వెళ్లి పరిష్కారం చేసుకోవాలన్నారు. ఆయనతోపాటు డీఏస్పీ శ్రీనివాసులు, సీఐ రవిందర్, ఎస్సైలు రమాదేవి, రమేశ్, ఇందిర, వీరమల్లు, శివకుమార్, సైదులు, సదా ఉస్సేన్ ఉన్నారు.

డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

అవగాహన కల్పిస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 19: డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలని ఎక్సైజ్ సీఐ నాగిరెడ్డి, ఎస్సై సతీశ్ అన్నారు. బుధవారం మండలంలోని పెద్దకార్పాములలో డ్రగ్స్‌ను అరికట్టేందుకు ఎక్సైజ్, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో సంయుక్తంగా ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. కిరాణం షాప్‌లతోపాటు బెల్ట్ షాప్‌లల్లో తనిఖీలు చేశారు. ఎవరైనా డ్రగ్స్ విక్రయించిన వాడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం యువత, గ్రామప్రజలకు డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ ఎస్ఐ హన్మంతోపాటు పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

వెట్టిచాకిరి చేపిస్తే చర్యలు తప్పవు

పోస్టర్ విడుదల చేస్తున్న ఆర్డీవో మాధవి

అచ్చంపేట రూరల్, ఫిబ్రవరి19: వెట్టిచాకిరి చేపిస్తే ఎంతటి వారైనా చట్టపరమైన చర్యల్లో శిక్ష తప్పదని ఆర్డీవో మాధవి అన్నారు. బుధవారం రాత్రి తాసీల్దార్ ఎస్సైలతో కలిసి పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వెట్టిచాకిరి చేపించి ఇతర పనులకు మానవ అక్రమ రవాణా ఉపయోగిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.అక్రమ మానవ నివారణపై అవగాహన కల్పించడంలో భాగంగా ఉమెన్ సేఫ్టీ వింగ్ అండ్ లేబర్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పోస్టర్ రూపొందించారు. డీటీ కేశవులు, సంస్థ ప్రతినిధులు విజయరాజు, భూపతి, విష్ణు, మహేశ్, వెంకట రాజు, జయప్రకాశ్, అంజి రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి

వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై శంషొద్దీన్

చారకొండ, ఫిబ్రవరి 19: వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలని, అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్సై శంషొద్దీన్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలో జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనదారులు వాహనాలకు సంబంధించిన ఇన్సూరెన్స్, ఆర్సీ, లైసెన్స్ తదితరపత్రాలు కలిగి ఉండాలని చెప్పారు. అనంతరం రోడ్డు నిబంధనలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. తనిఖీలో హెచ్‌సీ తిరుమల్‌రావు, పీసీలు ఏడు కొండల్‌రెడ్డి, మల్లేశ్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

రజత పతకాలు సాధించిన నల్లమల అక్కాచెల్లెలు

అమ్రాబాద్, ఫిబ్రవరి 19: తెలంగాణ రాష్ట్ర యూత్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లో నల్లమల ప్రాంతం పదర మండలానికి చెందిన ఇద్దరు అక్కాచెల్లెల్లు భానుప్రియ, మధుప్రియ బుధవారం రజత పతకాలు సాధించారు. హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ సింథటిక్ ట్రాక్‌లో ఈ నెల 18, 19లలో జరిగిన 11వ ఛాంపియన్‌షిప్‌లో అండర్-18 విభాగంలో భానుప్రియ వంద మీటర్ల పరుగు పందెంలో, మధుప్రియ వెయ్యి మీటర్ల పరుగులో రజత పతకాలను సాధించినట్లు కోచ్ పరశురాం తెలిపారు. ఈ మేరకు.. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ డాక్టర్ స్వాములు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ భవిష్యత్‌లో జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలని కోరారు.

పండ్లు పంపిణీ

నాగర్‌కర్నూల్ రూరల్, ఫిబ్రవరి 19 : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు ఎదురుగా ఉన్న మర్రి అన్న క్యాంటీన్ వద్ద శ్రీశైలం వెళ్లే శివస్వాములకు, స్థానికులకు పండ్లను పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే మర్రిజనార్దన్‌రెడ్డి వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పండ్ల పంపిణీ చేపట్టారు. కార్యక్రమంలో అవినాశ్, నరసింహ, మహేశ్, అనిల్ పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

శివాజీ మహరాజ్‌కీ జై

- నివాళులర్పించిన నేతలు, యువజన సంఘాల నాయకులు

నాగర్‌కర్నూల్ రూరల్, ఫిబ్రవరి 19 : నాగర్‌కర్నూల్ మండలంలో జరిగిన ఛత్రపతి శివాజీ జయంతిలో ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి పాల్గొన్నారు. మంతటి చౌరస్తాలో విగ్రహ విష్కరణ శంకుస్థాపన చేశారు. మంతటి చౌరస్తాను శివాజీ చౌరస్తాగా నామకరణం చేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈశ్వర్‌రెడ్డి, నగేశ్, పాపిరెడ్డి, శివాజీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

శివాజీ చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి, నాయకులు

బీఎస్పీ ఆధ్వర్యంలో..

నాగర్‌కర్నూల్ టౌన్, ఫిబ్రవరి 19: ఛత్రపతి శివాజీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి పృథ్వీరాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాంచందర్, కల్యాణ్, నాగేష్, భాస్కర్, మండలాల అధ్యక్షులు ఉన్నారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి19: మండలంలోని తర్నికల్‌లో ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు శివాజీ సేవలను కొనియాడారు.. శివస్వాములు సురేశ్‌గౌడ్, తిరుపతయ్య, లింగం, అనిల్‌గౌడ్ ఉన్నారు.

పెద్దకొత్తపల్లి మండలంలో..

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 19: మండలంలోని ఆయా గ్రామాల్లో శివాజీ జయంతిని యువ సేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో రమేశ్‌గౌడ్, పరుశురాములు, వెంకటేశ్, నందీశ్వర్, సాయికృష్ణ, రాజు, సుధాకర్ రావు, పరుశురాములు, గజేంద్ర, శివుడు, మల్లేశ్, అశోక్, రాఘవేంద్ర పాల్గొన్నారు.

ఊర్కొండలో..

ఊర్కొండ, ఫిబ్రవరి19: మండల పరిధిలోని ఊర్కొండపేటలో గ్రామస్తులు శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడారు.. ఛత్రపతి శివాజీ సేవల గురించి కొనియాడారు..శివాజీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 19: మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో యువజన సంఘాల ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో ఏర్పాటుచేసిన ఆయన చిత్రపటానికి పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత వేణుగోపాల్‌గౌడ్,కాంగ్రెస్ నేత శ్రీనివాస్ హడ్దూర్,దేవాలయ కమిటీ అధ్యక్షులు దాచేపల్లి వేణు, మార్కెట్ డైరక్టర్ మాదవులు, లింగం, బద్రినారాయణ, శ్రీను,శివ, బాలు, శేఖర్, వెంకటేష్‌పాల్గొన్నారు.

అచ్చంపేట పట్టణంలో

అచ్చంపేట టౌన్, ఫిబ్రవరి 19: అచ్చంపేట పట్టణంలోని కూరగాయల మార్కెట్ వద్ద యువజన సంఘం ఆధ్వర్యంలో శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం పట్టణంలోని పురవీధుల గుండా శివాజీని ఊరేగించారు. కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, లక్ష్మణ్, ఖాజాజీ, బాలాజీ, శంకర్, జహంగీర్, మున్నాజీ, ఉమాశంకర్, మల్లాజీ, గంగాజీ పాల్గొన్నారు.

ఉప్పునుంతలో..

ఉప్పునుంతల, ఫిబ్రవరి19: మండల పరిధిలోని ఉప్పరిపల్లిలో ఛత్రపతి శివాజీ జయంతిని శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భానుప్రకాష్‌రెడ్డి, వెంకటేశ్, గోవర్ధన్‌రెడ్డి, ఇంద్రాసేనారెడ్డి పాల్గొన్నారు.

బల్మూరులో..

బల్మూరు, ఫిబ్రవరి19: ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా బుధవారం మండలంలో ఆయా గ్రామాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ మేరకు.. పలువురు ఆయన సేవలను కొనియాడారు. ఆరెకటిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తిలో విగ్రహానికి నివాళులర్పిస్తున్న శివస్వాములు

అచ్చంపేటటౌన్‌లో చిత్రపటానికి నివాళులర్పిస్తున్న యువజన సంఘం సభ్యులు

నాగర్‌కర్నూల్‌లో నివాళిలర్పిస్తున్న నాయకులు

వివాహిత ఆత్మహత్య

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 19: మండలంలోని గొరిటతండాకు చెందిన వివాహిత ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై నరేందర్‌రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాలిలా.. ఈ నెల 18న తండాకు చెందిన పాత్లావత్ సంధ్య (22) యువతి సాయంత్రం ఉరి వేసుకున్నట్లు తెలిపారు.అయితే ఈ మృతిపై మృతురాలు తల్లి అనుమానాలు వ్యక్తం చేసినట్లు ఎస్సై తెలిపారు. భూత్పూరు మండలం భట్టుపల్లి తండాకు చెందిన సంధ్యను గొరిట తండాకు చెందిన జగన్‌కిచ్చి 2023మేలో వివాహం చేశారు. ఈ సమయంలో 10 తులాల బంగారం, రూ.10 లక్షలు అందజేశారు. అయితే వివాహ తర్వాత కొద్దిరోజులు సజావూ సాగగా.. పాప జన్మించింది. అదనపు కట్నం కోసం వేధింపులు మొదలైనట్లు మృతురాలి తల్లి అంజమ్మ తెలిపింది. తన బిడ్డను శారీరకంగా..మానసికంగా వేధించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. చనిపోయిందని ఆరోపించింది. కేసునమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కారుబోల్తా.. తప్పిన ప్రమాదం

బోల్తా పడిన కారు

దోమలపెంట, ఫిబ్రవరి 19: కారు బోల్తాపడి ప్రమాదం నుంచి తప్పిన సంఘటన అమ్రాబాద్ మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలిలా.. శ్రీశైలం-హైదరాబాద్ ప్రధాన రహదారి వటవర్లపల్లి గ్రామ సమీపంలో హైదరాబాద్ నుంచి శ్రీశైలం వెళ్తున్న హైదరాబాద్‌కు చెందిన శివమాలలో ఉన్న మహేందర్‌రెడ్డి భక్తుడి కారు అదుపు తప్పి బోల్తా పడటంతో భక్తుడికి గాయాలయ్యాయి. ప్రమాదంలో కారు నుజ్జు నుజ్జుయి ఎయిర్ బ్యాగ్స్ తెరుచుకోవడంతో ప్రాణాపాయం తప్పింది.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

నాగర్‌కర్నూల్ రూరల్, ఫిబ్రవరి 19 మండలంలోని గగ్గలపల్లి గ్రామానికి చెందిన రాజు(డ్యాన్స్ మాస్టర్) అనే వ్యక్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ఉరేసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఇది గమనించిన స్థానికులు 100కు ఫోన్ చేసి పోలీసులకు సమాచార మందించారు. స్పందించిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున పోలీసులు అతడిని అదుపులోకి తీసుకొన్నారు. అతడి జేబులో రాసి పెట్టుకున్న సూసైడ్‌నోట్‌ను చూడగా గగ్గలపల్లికి చెందిన తనకు భార్యతో కుటుంబ కలహాలనేపథ్యంలో మదన పడుతున్నట్లు రాసుకున్నాడు. అనంతరం పోలీసులు అతడిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

బస్టాండ్‌లో అనాథ వృద్ధుడు మృతి

బిజినేపల్లి, ఫిబ్రవరి 19: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో వట్టెం గ్రామానికి చెందిన అనాథ వృద్ధుడు గోవిందు(65) మృతి చెందాడు. బస్టాండ్‌లో మృతదేహాన్ని చూసిన స్థానికులు పోలీసుకు సమాచారం ఇవ్వగా వారు వచ్చి పరిశీలించగా మరణించినట్లు నిర్ధారించారు. అతడికి ఎవరూ లేరని.. మృతదేహాన్ని నాగర్‌కర్నూల్‌కు తరలించినట్లు బిజినేపల్లి-2 ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

శ్రీశైలంలో శివరాత్రి శోభ

- విద్యుద్దీప కాంతుల్లో ఆలయం

శ్రీశైలం, ఫిబ్రవరి 19: శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగా వైభవంగా ప్రారంభమయ్యాయి. పురవీధులన్నీ విద్యుదీకాంతులతో దేదీప్యమానంగా దర్శనమిస్తున్నాయి. 11 రోజులపాటు జరిగే ఉత్సవాలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక నుంచి భక్తులు భారీగా తరలివస్తున్నారు. ఆలయ ఈవో శ్రీనివాసరావు దంపతుల ఆధ్వర్యంలో బుధవారం ఉదయం సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ శివసంకల్పాన్ని పఠించిన వేదపండితులు అతివృష్టి, అనావృష్టి నివారించబడి.. పంటలు బాగా పండి.. రైతాంగం సుభిక్షంగా ఉండాలని భ్రమరాంబ, మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ అవసరమైన మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. ఆలయ దర్శన వేళల్లో మార్పులు, ఆర్జిత సేవలు రద్దు చేశామన్నారు. ఇరుముడితో వచ్చే స్వాములకు చంద్రావతి కల్యాణ మండపంలో నాలుగు కంపార్ట్‌మెంట్ల ద్వారా దర్శనాలను కల్పిస్తున్నారు. ఉచిత, శీఘ్ర దర్శనానికి 17 కంపార్ట్‌మెంట్‌ల్లో భక్తులు వేచి ఉండేలా ఏర్పాట్లు చేశామన్నారు. 35 లక్షల లడ్డూ ప్రసాదాలు.. 15 ప్రత్యేక, 8 అదనపు కౌంటర్లు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. నిరంతరం మంచినీరు, అన్నప్రసాదాలు, అల్పాహారం, బిస్కెట్లు అందిస్తున్నట్లు పీఆర్‌వో శ్రీనివాస్‌రావు తెలిపారు. పాతాళగంగ వద్ద షవర్లు, గంగాభవాని స్నానగట్టాలు, పుష్కరిణి అందుబాటులోకి తీసుకొచ్చారు. హాజరయ్యే యక్ష గంధర్వ గణాలకు ఆలయ ప్రాంగణంలో నిర్ణీత స్థలాలు కేటాయించి నిత్యోత్సవ పూజలు నిర్వహించనున్న టువంటి స్థానాచార్యులు పూర్ణానంద ఆరాధ్యులు తెలిపారు.

మహా శివరాత్రి సందర్భంగా పూజలు చేస్తున్న ఈవో

విద్యార్థుల్లో విద్యా నైపుణ్యాన్ని పెంపొందించాలి

దేవులతండాలో రికార్డులను పరిశీలిస్తున్న ఎంఈవో

అచ్చంపేటరూరల్, ఫిబ్రవరి19: ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థుల్లో విద్య నైపుణ్యాన్ని పెంపొందించాలని ఎంఈవో పి. జీవన్ కుమార్ ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం మండలంలోని ఆయా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను తనిఖీచేసి పలురకాల రికార్డులను పరిశీలించి ఆయాపాఠశాల హెచ్‌ఎంలకు విద్యబోధనపై సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో టీచర్ రఘునాథ్ రెడ్డి, సీఆర్‌టీలు పత్యానాయక్, తిరుపతయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల ఆకస్మిక తనిఖీ

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 19: మండల పరిధిలోని దేవునితిర్మాల పుల్‌లో ప్రైమరీ స్కూల్‌ను బుధవారం ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించడంతోపాటు పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్న భోజన విషయంలో రాజీపడొద్దని నిర్వాహకులకు సూచించారు. విద్యార్థులకు అర్థమయ్యేవిధంగా విద్యాబోధన ఉండాలని సూచించారు.

కేంద్ర బడ్జెట్‌ను సవరించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు

నాగర్‌కర్నూల్ టౌన్, ఫిబ్రవరి 19: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ బడా కార్పొరేట్ శక్తులకు మాత్రమే అనుకూలంగా ఉందని, బడ్జెట్ గణాంకాలను సవరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు, సీపీఐ జిల్లా కార్యవర్గస భ్యుడు వెంకటయ్య డిమాండ్ చేశారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం బడా కార్పొరేట్ శక్తులకు రాయితీలిస్తూ పేదలపై భారం మోపుతున్నదని, సంక్షేమ పథకాలకు గణనీయంగా బడ్జెట్ తగ్గించిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగంపై వచ్చే జీఎస్టీ డబ్బులు మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం తన ఆధీనంలో పెట్టుకొని రైతుల సంక్షేమాన్ని విస్మరిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు శ్రీనివాస్, దేశ్యనాయక్, ఆంజనేయులు, శివవర్మ, శంకర్ పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

బైపాస్ బాధితులను ఆదుకోవాలి: సీపీఐ

చారకొండ, ఫిబ్రవరి 19: కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారి విస్తరణలో భాగంగా చారకొండ-మర్రిపల్లి వరకు చేపట్టిన బైపాస్ రోడ్డులో ఇండ్లు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని సీపీఐ జిల్లా సమితి సభ్యుడు శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండలంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.బాధితులకు ఇంటి స్థలం తోపాటు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అపార్‌పై ప్రత్యేక దృష్టి పెట్టండి

- అదనపు కలెక్టర్ అమరేందర్

నాగర్‌కర్నూల్‌టౌన్, ఫిబ్రవరి 19: విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అపార్ జనరేషన్ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి పెట్టాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అమరేందర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం సాయంత్రం అపార్‌పై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి పాఠశాల, కళాశాలలో అపార్ జనరేషన్ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని జూనియర్ కళాశాలలు, పాఠశాలల్లో ఈ ప్రక్రియ వేగంగా సాగేందుకు ప్రిన్సిపాల్స్, ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోలు చర్యలు చేపట్టాలన్నారు. అపార్‌లో బర్త్ సర్టిఫికేట్ మంజూరుకు సంబంధించి నెలకొన్న సందేహాలపై డిజిటల్ అసిస్టెంట్లకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో డీఈవో వెంకటరమణ, డీవీఈవో వెంకటరమణ, డీటీడబ్ల్యూ ఫిరంగి, సెక్టోరియల్ అధికారులు నూరుద్దీన్, షర్ఫొద్దీన్, వెంకటయ్య, మురళిధర్‌రెడ్డి, కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్యపరిష్కంచాలి

కొల్లాపూర్ రూరల్, ఫిబ్రవరి 19: మండలంలోని బోడబండ పంచాయతీ పరిధిలోని ఎర్రగట్టు బొల్లారం, బోడబండ తండాకు తాగునీటి సమస్య పరిష్కరించాలని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్ ఆధ్వర్యంలో గ్రామస్తులు మిషన్ భగీరథ ఏఈకి బుధవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తాగునీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు. కార్యక్రమంలో సుధాకర్, మహేష్, నిరంజన్, చంటి, నాగరత్నం, ఎంఈఎఫ్ డివిజన్ ప్రెసిడెంట్ నర్సింహ పాల్గొన్నారు.

ఉద్యోగ కల్పనకు నాంది పలకాలి

- వందేమాతరం ఫౌండేషన్ చైర్మన్ రవీందర్

నాగర్‌కర్నూల్ రూరల్, ఫిబ్రవరి 19 : జిల్లా కేంద్రంలో శ్రీపురం రోడ్డులో ఉన్న ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ (ఆర్ట్స్ అండ్ కామర్స్)కళాశాలలో వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవ సమాజ నిర్మాణంలో విద్యావశ్యకత కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణయ్య అధ్యక్షత నిర్వహించగా.. ముఖ్య అతిథిగా వందేమాతరం ఫౌండేషన్ చైర్మన్ రవీందర్ హాజరై మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి ప్రణాళికబద్ధంగా ఉండాలని సూచించారు. మన చదువు, ఉద్యోగం కోసం కాకుండా ఉద్యోగాల కల్పనకు నాంది పలకాలని పిలుపునిచ్చారు. విద్యార్థి ఎదుగుదల కుటుంబానికి గ్రామానికి ఆదర్శంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ధర్మ, తెలంగాణ గాంధీ స్మారక నిధి చైర్మన్ భూదాన సుబ్బారావు, చైల్డ్ వెల్ఫేర్ ఉద్యమకర్త లక్ష్మణ్, అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కామ్రేడ్ వెంకటస్వామి సంస్మరణ సభ

కొల్లాపూర్ రూరల్, ఫిబ్రవరి19: మండలంలోని సింగోటం సీపీఐ నాయకుడు డి. వెంకటస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. బుధవారం సింగోటంలో కామ్రేడ్ డి.వెంకటస్వామి సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బాల్‌నర్సింహ హాజరై నివాళులర్పించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. డి వెంకటస్వామి పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. వెంకటస్వామి కుటుంబానికి ఆయన సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎస్ఎండీ ఫయాజ్, నర్సింహ, ఇందిర, శ్రీను, శివుడు, కిరణ్, శివకృష్ణ పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ సర్టిఫికెట్ అందుకున్న విశ్వప్రసాద్

నాగర్‌కర్నూల్ టౌన్, ఫిబ్రవరి 19 : క్లబ్, రాష్ట్ర స్థాయిలో లయన్స్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో తన వంతు కృ